GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్® Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 29 -05-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు జూన్ 2న మంజూరీ పత్రాలు

- మొదటగా రూ. 50 వేలు, రూ. లక్ష లోపు కేటగిరీల వారికి అందజేత
- లబ్ధిదారులు యూనిట్లు స్థాపించి ఆర్థిక పురోగతి సాధించేలా పర్యవేక్షణ
- కలెక్టర్లతో వీ.సీలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వెల్లడిద

యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపికైన లబ్దిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న మంజూరీ పత్రాలు (ప్రొసీడింగ్స్) అందజేయడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకంపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం

9లో

# నాట్లు వేసే లోపే రైతు భరోసా వేస్తాం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో చిట్యాల లో షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** రైతు వ్యవసాయ రంగంలో అన్ని ఒడిదుడుకులను ఎదుర్కొని నిలదొక్కుకున్నప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తుందని ,వ్యవసాయాన్ని పండగ చేయడంలో సహకరిస్తుందని తెలిపారు. ఈ సంవత్సరం 15 రోజుల ముందే తొలకరి పలకరించిందని, ఇందుకు తగ్గట్టుగా రైతులు ఎలాంటి పంటలు వేసుకోవాలో ప్రణాళిక చేసుకోవాలని కోరారు. దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని పండించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ధాన్యం పండించిన రైతులకు 1150 కోట్ల రూపాయలు వారి ఖాతాలలో వేయడం జరిగిందని తెలిపారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ కింద 70 వేలకోట్ల రూపాయలు జమ చేస్తే,తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మొదటి పంటకే 2 లక్షలలోపు ఋణాలున్న రైతుల ఖాతాలలో

మిగతా 3లో

# జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య

- జర్నలిస్టుల ఐక్యవేదిక.
- ప్రశ్నించే గొంతులపై కేసులా..
- సమాధానం చెప్పలేక ఎదురుదాడులు..
- భద్రాచలం రామాలయ ఈవో, మరియు కొంతమంది ఆలయ అధికారులు తీరుపై సమావేశం...
- దాడులను ఖండించిన జర్నలిస్టుల ఐక్యవేదిక..



భద్రాద్రి కొత్తగూడెం మే 28: గత కొంతకాలంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ కార్యనిర్వహణ అధికారి తీరుపై భద్రాచలం జర్నలిస్టులు అత్యవసర సమావేశం జర్నలిస్టుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం నాడు తెలంగాణ హరిత టూరిజం హెూటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాత్రికేయులు పూనెం

మిగతా 8లో



## దేశభక్తి పెంపొందించేందుకు ఐవీవో చేస్తున్న కృషి అభినందనీయం.

**కోదాడ మే 28 ( క్రైమ్ మిర్రర్ ):** ప్రజల్లో దేశభక్తి పెంపొందించేందుకు ఇండియన్ వేటరన్ ఆర్గనైజేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రముఖ సినీ నటుడు సుమన్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని సింగారం వెళ్లే దారిలో ఐవివో రోడ్డులో ఏర్పాటు చేసిన వంద అడుగుల జాతీయ జెండాను సందర్శించి మాట్లాడారు. ఆర్మీలో దేశ రక్షణలో సేవలందించి పదవి విరమణ అనంతరం విశ్రాంతి తీసుకోకుండా ఐవివో పేరిట ప్రజల్లో దేశభక్తి పెంపొందించేందుకు చేస్తున్న సేవలను వారు కొనియాడారు. అనంతరం పాహల్గంలో మృతి చెందిన భారతీయులకు ఆపరేషన్ సింధూర్ లో మృతి చెందిన సైనికులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐవిఓ సభ్యులు హీరో సుమన్ కు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. హీరో సుమన్ కు ఐ వి ఓ స్టేట్ అడ్వైజర్ కమిటీ మెంబర్ గా రాష్ట్ర అధ్యక్షులు ఉజ్జిని రవీందర్ రావు ఆమోదంతో నియమించారు. ఈ కార్యక్రమంలో %అజశీ% స్టేట్ కోఆర్డినేటర్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ %ణతీ +%.మధుసూదన్ రావు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమెన్ వింగ్ ప్రెసిడెంట్ సామినేని ప్రమీల . డిసిప్లేన్ కమిటీ చైర్మన్ కే వెంకన్న, యూత్ సెక్రటరీ వెస్ట్ మహాదేవ్, యూత్ వింగ్ సెక్రటరీ ఈస్ట్ నవీన్, జిల్లా కోఆర్డినేటర్ షేక్ రహీం, స్టాలిన్, నాగార్జున, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ నలుమూలల చాటిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్:

**కోదాడ మే 28 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచ నలుమూలలను సాటి చెప్పిన మహనీయులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని రాష్ట్ర తెలుగుదేశం ఆర్గనైజింగ్ మాజీ సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు బుధవారం పట్టణంలో స్థానిక ఖమ్మం ఎక్స్ రోడ్ నందు ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలను ఉప్పగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హాజరైన సైదేశ్వరరావు, కోదాడ పట్టణ మాజీ అధ్యక్షులు గుండ్లపల్లి సురేష్ లు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నిరుపేదలకు అనేక సమక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు ఇప్పటికీ పేద ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మహా నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు ఎన్టీఆర్ ఆశయాలను సాధించిన నాడే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళులని తెలిపారు ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంటు పార్టీ కార్యదర్శి కొల్లు నర్సయ్య. మండల పార్టీ అధ్యక్షులు చాపల శ్రీను కొల్లు.సత్యనారాయణ. అశోక్. లింగారావు. బాబురావు. సత్యం. సుభాష్ చంద్రబోస్ వీరయ్య. పూర్ణచంద్రరావు. తదితరులు పాల్గొన్నారు



## జైహింద్ సభను జయప్రదం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ప్రతిఒక్కరు సమాయత్తం కావాలి

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపు**

**కూకట్ పల్లి, మే 28 (క్రైమ్ మిర్రర్) :** ఆల్ ఇండియా ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు టీపీసీసీ నిర్వహిస్తున్న జైహింద్ యాత్రను విజయవంతం చేయాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసిసి ఇన్చార్జ్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు హాజరుకానున్నారు. ఈనేపద్యంలో సభ విజయవంతం కావడానికి తీసుకోవలసిన చర్యలను ఆయన బుధవారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో చర్చించారు. నియోజకవర్గంలో నుంచి నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు,



మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలి


**ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మందుల కొరత లేకుండా చూడాలి**

**౦ బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

**బాలానగర్, మే 28 (క్రైమ్ మిర్రర్) :** ప్రతి ఒక్కరికి ఇలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ లో బాలానగర్ మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా డాక్టర్ విజయనిర్మల భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిని బుధవారం ఆయనను వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో పేద ప్రజల అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల వారికి వైద్యసేవలు అందించాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మందుల కొరత లేకుండా చూడాలని, అదేవిధంగా



బీపీ, షుగర్, గర్భిణీ స్త్రీలు, సీజనల్ వ్యాధుల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగు సూచనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ పీహెచ్ఎన్ రాములమ్మ, హెచ్ఎస్. రవి వికుమార్, స్వరూప, రజిత, యామిని, పాపమ్మ ,ఎంపీహెచ్ఏ రోహిణి తదితరులు పాల్గొన్నారు.




## ఉస్మానియా యూనివర్సిటీ హాస్టల్ చీఫ్ వార్డెన్ గా మేడి శ్రీనివాస్

**౦- సత్కరించిన కుటుంబ సభ్యులు**

**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** ఉస్మానియా విశ్వవిద్యాలయం క్యాంపస్ హాస్టల్ కి చీఫ్ వార్డెన్ గా మేడి శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్నలు అయిన మేడి వెంకటేష్, రమేష్ మేడి లు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీనివాస్ స్వస్థలం నల్లగొండ జిల్లా, చిట్యాల మండలం, వట్టిమర్తి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మేడి లింగయ్య – మారమ్మ లకి మూడవ సంతానం. పెద్ద అన్న వెంకటేష్ (ప్రభుత్వ ఉపాధ్యాయులు), రెండవ అన్న రమేష్ మేడి (ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏడిఈ) గా విధులు నిర్వహిస్తున్నారు చివరి వారైనా శ్రీనివాస్ చీఫ్ వార్డెన్ గా ఎంపికవ్వడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు

**చౌటుప్పల్, మే 28(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల దండు మల్కాపురం గ్రామంలో శ్యాంసుందర్ నివాసంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది శ్యాంసుందర్ మాట్లాడుతూ తెలుగురాజకీయాల్లో ప్రభంజనం సృష్టించిన మహోన్నత వ్యక్తి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు అని అన్నారు.తెలుగు ప్రజల గుర్తింపు విశ్వవ్యాప్తం చేసిన ఎన్టీఆర్ కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ ప్రజా సంక్షేమం,రాజకీయ,సినిమా సాంస్కృతిక రంగాల్లో వారు చేసిన కృషి,కోట్లాది హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది అన్నారు ఈ కార్యక్రమంలో పబ్బు శ్రీనివాస్ గౌడ్, సిలువేరు భిక్షపతి,రాచర్ల భద్రయ్య,అప్పిసు లింగస్వామి, చందుపట్ల సాయి నేత,పాల్గొన్నారు



# నాట్లు వేసే లోపే రైతుల ఖాతాలలో రైతు భరోసా వేస్తాం



(మొదటి పేజీ తరువాయి)

28 వేల కోట్లను జమ చేసినట్లు ఆయన వెల్లడించారు. రైతు భరోసా,రైతు భీమా, ఎరువులు, విత్తనాలు సకాలంలో ఇచ్చినప్పుడే రైతు సక్రమంగా వ్యవసాయం చేయగలడన్నారు. కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో నల్గొండ జిల్లా, చిట్యాల మండల వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ను ఆయన బుధవారం ప్రారంభించారు వ్యవసాయ మార్కెట్లో నిర్వహించిన నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం మంత్రి మాట్లాడుతూ ఈ వానాకాలం రైతులు నాటు పెట్టకముందే రైతు ఖాతాలలో రైతు భరోసానిధులు వేస్తామని చెప్పారు. తొలకరి ముందుగానే వచ్చినందున రైతులు ముందుగానే నాట్లు వేసుకోవాలని, అకాల వర్షాలు, అనుకొని సంఘటనలు జరిగినప్పుడు తట్టుకొని నిలబడే విధంగా రైతు పంటలు వేసుకోవాలని, ముఖ్యంగా ఆయిల్ ఫామ్,సాంప్రదాయ వంటల వైపు మొగ్గు చూపాలని, నల్గొండ జిల్లాలో త్వరలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. తక్కువ నీటితో అధిక దిగుబడి నిచ్చే కొత్త పంటలను పండించాలని ఆయన పిలుపునిచ్చారు. జాజి, ఒక్క, పామాయిల్ వంటి పంటలను సాగు చేయాలని ,అలాగే ఇతర కొత్త పంటల ఆవిష్కరణకు రైతులకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వరి పత్తితో పాటు ,మనకు అవసరమయ్యే పంటలను పండించాలని, పంటలు బాగా పండాలంటే పురుగుమందులు, యూరియా వాడకం తగ్గించాలని, సాంప్రదాయ వ్యవసాయానికి వెళ్లాలని, వ్యవసాయాన్ని పండుగ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుకు పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు.రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను సమానంగా ముందుకు తీసుకెళుతున్నామని, చౌటుప్పల్ మార్కెట్ యార్డ్ లో ఉన్న 8 గ్రామాలను చిట్యాల మార్కెట్ యార్డ్ లోకి విలీనం చేయడం, నార్కెట్పల్లి సబ్ మార్కెట్ యార్డులో మిగిలిపోయిన పనులు ,గోడౌన్ మంజూరు విషయం ఆలోచిస్తామని తెలిపారు.రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా, రైతు బీమా, విద్యుత్, ఎరువులు, విత్తనాలు వంటివి సకాలంలో రైతుకు అందజేసినప్పుడు రైతు సరైన విధంగా పంటలు పండించగలుగుతాడని తెలిపారు. దేశంలోనే అత్యధికంగా వరి పండించిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం. ఘనత సాధించిందని అన్నారు. రోహిణి కార్తిలోనే వర్షాలు వచ్చినందున రైతులు ముందే నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని, వారం, పది రోజుల్లో రైతు భరోసా వస్తుందని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీలకు ప్రత్యేక స్థానం ఉందని, మార్కెట్లకు ఉన్న పేరు ప్రతిష్టాలను కాపాడాల్సిన బాధ్యత కొత్త మార్కెట్ కమిటీల పై ఉందని చెప్పారు. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై చిట్యాల వద్ద ఏర్పాటు చేస్తున్న వెండ్ల విషయంలో జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ తో మాట్లాడి






నిర్ణయం తీసుకోవాలని ఆయన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి సూచించారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ప్రజాపాలన అందించే దిశగా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, మంత్రుల ప్రత్యేక పర్యవేక్షణలో పరిపాలన కొనసాగుతున్నదని, చిట్యాల జాతీయ రహదారిపై అండర్ పాస్ నిర్మాణం విషయమై జాతీయ రహదారి సంస్థకు ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. వేముల వీరేశం మాట్లాడుతూ చిట్యాల మార్కెట్ యార్డ్ పరిధిలోకి వచ్చే ఎనిమిది గ్రామాలు చౌటుప్పల్ మార్కెట్ యార్డులో ఉన్నాయని, వాటిని చిట్యాల మార్కెట్ యార్డ్ లో విలీనం చేయాలని ,నార్కెట్ పల్లి సబ్ మార్కెట్ యార్డులో మిగిలిపోయిన పనులను పూర్తి చేయటం , గోడౌను చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కి విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు మంచి పేరు ఉందని, దీనిని ఆలాగే కొనసాగించాలని కోరారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు వెళుతున్నదని, బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో యోగాపై అవగాహన కై రూపొందించిన గోడ పత్రికను మంత్రి ఆశ వర్కర్లతో కలిసి ఆవిష్కరించారు. చిట్యాల నూతన వ్యవ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద,వైస్ చైర్మన్ ఐత రాజు యాదయ్య,డైరెక్టర్లు దారా యాదయ్య,కోనేటి యాదగిరి,రెముడాల యాదయ్య, దుబ్బాక అరుణవెంకటరెడ్డి,షేక్ కరీం సాయిబాబ,కొండ ఎల్లయ్య, తోడుసు వీరయ్య,లెంకలల విజయేందర్ రెడ్డి,బింగి కొండయ్య నీరుడు రాంరెడ్డి,బూరుగు కృష్ణయ్య,గజ్జల భాస్కర్ తోపాటు సభ్యులుగా జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్, ఆర్ డి ఓ అశోక్ రెడ్డి , వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా మార్కెట్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి, ఎమ్మార్వో కృష్ణ, ఎంపీడీవో జయ లక్ష్మీ , పగిడిమర్రి గిరిబాబు, పూజార్ల శంబయ్య,పి ఏసీ ఎస్ చైర్మన్ మల్లేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పోకల దేవదాస్, చిట్యాల పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, , కనకదుర్గ గుడి చైర్మన్ మారగొని ఆంజనేయులు, గుడిపాటి లక్ష్మీ నరసింహ, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశ్వర్లు,వనమా వెంకన్న, ఏనుగు రఘుమా రెడ్డి, బొంతల అంజిరెడ్డి, అంతటి నరసింహ, కొంపెల్లి వెంకట్ రెడ్డి, వడ్డేపల్లి లక్ష్మయ్య,మల్లెబోయిన మల్లేష్, సాగర్ల నరేష్, మెట్టు మనోహర్,ఎరుపుల పరమేష్, ఎద్దుల పూరి కృష్ణ,బెల్లి సత్తయ్య, కోసనం అశోక్, కళ్లెం నరసింహ, సల్ల రాజు, శ్రీకాంత్ చారి, తదితరులు పాల్గొన్నారు





## విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం, ఎస్సీ, ఎస్టీ లకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థ లలో 25% రిజర్వేషన్ అమలు చెయ్యాలి...

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి: దామరచర్ల :** టి.ఆర్.జి.ఎస్ వ్యవస్థాపకులు ధీరావత్ రవి నాయక్...డిమాండ్ నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గల సబ్ -కలెక్టర్ కార్యాలయం నందు బుధవారం విద్యాహక్కు చట్టం 2009 ద్వారా మిర్యాలగూడ పట్టణంతో పాటు గా డివిజన్ పరిధిలో ఉన్న ప్రైవేట్,ఇతర కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఎస్సీ,ఎస్టీ ల పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు 25% సీట్లు కేటాయించుటకు తగిన విధముగా చర్యలు చేపట్టవలసిందిగా మిర్యాలగూడ సబ్ -కలెక్టర్ కి తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం టి.ఆర్.జి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శి ధీరావత్ శ్రీను నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరం జూన్ మొదటి వారంలో ప్రారంభం కానున్నందున విద్యా హక్కు చట్టం 2009 అమలు చేసేందుకు తగిన విధంగా విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలను జారీ చేసి అమలు పరిచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది. అలాగే మిర్యాలగూడ పట్టణంలోని చట్ట విరుద్ధంగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు లక్షలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి నెలకొన్నదని, ఇట్టి గుత్తాధిపత్య విద్యా సంస్థలకు ముక్కుతాడు వేసేందుకు యూపీఏ- 1 ప్రభుత్వం విద్యాహక్కు చట్టం 2009 లో తెచ్చిందని అన్నారు. కానీ నేటి వరకు ఆ చట్టం అమలు చేసేందుకు చర్యలు మాత్రం శూన్యమని,కావున ప్రాంతీయ కార్యనిర్వాహక ప్రభుత్వ ఉన్నతాధికారిగా తగు చర్యలు తీసుకొని బడుగు, బలహీన వర్గాల పేద పిల్లలకు విద్య అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనావత్ శ్రీను నాయక్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ధీరావత శీను నాయక్ , జిల్లా ఉపాధ్యక్షులు నాగు నాయక్ , జిల్లా సహా కార్యదర్శి నరేష్ , నాయక్, గణేష్ మరియు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## దళారులను నమ్మి మోసపోవద్దు రైతులు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని ఏఈవో మాధగోని నరసింహ గౌడ్ తెలిపారు..మునుగోడు మండలములోని కలవలపల్లి గ్రామములో పంట మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించారు..పంట మార్పిడితో భూమి సారవంతంగా అవుతుందని పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు.విత్తనాలు కొనే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు.బిల్లులు కచ్చితంగా తీసుకోవాలన్నారు..మండల పరిధిలోని రత్తిపల్లి గ్రామములో ఏఈఓ నికిల్ ఆధ్వర్యములో రైతులకు అవగాహన కల్పించారు.మాజీ సర్పంచ్ మాధగొని రాజేష్ గౌడ్, ఏఈఓ నిఖి ల్ లు రైతులకు పలు సూచనలు ఇచ్చారు.అధీకృత డీలర్ల ద్వారానే పత్తి కొనుగోలు చేయాలని, దళారుల దగ్గరికి వెళ్లి మోసపోవద్దు అన్నారు.రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.





**ఆత్మరక్షణ కోసం తైక్వాండో దోహదపడుతుంది.**

**ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు.**

**క్రైమ్ మిర్రర్, చండూరు:** ఆత్మరక్షణ కోసం తైక్వాండో దోహదపడుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఈ నెల 25 వ తేదీ ఆదివారం నాడు నల్గొండ జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగాయి. కాగా ఈ పోటీలలో చండూరు మండల కేంద్రానికి చెందిన గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని, ప్రతిభ కనబరిచి పతకాలను సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థుల్లో టి. వేదాన్ని ఒకటవ తరగతి, కె. రిత్విక్ ఏడవ తరగతి, ఎం మధు శ్రీ 8 వ తరగతి విద్యార్థులు బంగారు పతకాలను, ఎం ఉదిత్ వెండి పతకం ను సాధించారు. కాగా తైక్వాండో పోటీలలో పథకాలు సాధించిన విద్యార్థులను బుధవారం డాక్టర్ కోడి శ్రీనివాసులు మెడల్స్ తో పాటు ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తైక్వాండో నేర్చుకోవడం వలన విద్యార్థుల్లో ఆత్మరక్షణ పెరగడంతో పాటు, మనోధైర్యం పెంపొందుతుందని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పథకాలను సాధించి, పుట్టిన ఊరుకు, చదువుకున్న పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ట్రైనర్ రమేష్, వెంకటేశ్వర్లు, యాదయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**తెలుగు జాతిని, గుర్తింపుని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు**

**జనసేన నాయకుడు ప్రేమ కుమార్**

**కూకట్ పల్లి, మే 28 (క్రైమ్ మిర్రర్) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా టిడిపి నాయకులు అట్లూరి దీపక్ చౌదరి, కొల్లూరి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు కెపిహెచ్బి కాలనీ జెఎన్టీయూ దగ్గర గల నందమూరి తారక రామారావు విగ్రహానికి కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యయ అతిథిగా హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ తారక రామారావు కళారంగాలకు, బడుగు, బలహీన వర్గాలకు జీవితాంతం సేవ చేశారని, తెలుగు జాతిని తెలుగువారి గుర్తింపుని ప్రపంచానికి చాటి చూపించి తెలుగువారి గౌరవాన్ని కాపాడారని ఇటువంటి పేదల పెన్నిధి మళ్లీ మనలో పుట్టాలని కోరుకుంటూ రామారావు ఆదర్శాలను ప్రతి ఒక్కరు పాటించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, పులగం సుబ్బు, బలిజేపల్లి శంకర్రావు, టిడిపి నాయకులు అయినంపూడి శివన్నారాయణ, ప్రవీణ్, రవి, కిషోర్, బాబు, టిడిపి నాయకులు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



# ఒయాసిస్ జనని యాత్ర' ను ప్రారంభించిన ఒయాసిస్ ఫెర్టిలిటీ డా. ఎం వి డి. అరుణ

**ముఖ్యఅతిథిగా ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్**




**భువనగిరి క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా భారతదేశంలో విశ్వసనీయ ఫర్టిలిటి కేర్ చెయిన్ గా పేరు పొందిన ఒయాసిస్ ఫెర్టిలిటీ మే నెలను మదర్స్ మంత్ గా వేడుక చేసుకుంటోంది. అందులో భాగంగా మదర్స్ డేని పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా 35 రోజుల పాటు 35 పట్టణాల్లో 'ఒయాసిస్ జనని యాత్ర' పేరిట ఉచిత మొబైల్ ఫర్టిలిటి క్యాంప్ యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐ.ఎం.ఏ అధ్యక్షులు డా. ప్రభాకర్, ఉపాధ్యక్షులు డా. ఇంద్రా మరియు ఒయాసిస్ ఫెర్టిలిటీ యొక్క ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ ఎం.వి.డి. అరుణ కలిసి ప్రారంభించారు. అనంతరం ఓయాసిస్ ఫెర్టిలిటీ సంస్థ వారు తెలంగాణ, ఆంధ్రలోని 14 పట్టణాల్లో క్యాంపులు నిర్వహించి, 400 జంటలకు ఉచిత ఫర్టిలిటీ స్క్రీనింగ్, సలహాలు అందించడంతోపాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ముందున్న లక్ష్యాలు: తెలంగాణలో 20 అదనపు క్యాంపులు నిర్వహించి, 1000 జంటలకు ఉచిత సేవలు (రక్తపరీక్షలు, వీర్య విశ్లేషణ, నిపుణుల కౌన్సెలింగ్) అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నమని తెలిపారు. ఈ సందర్భంగా ఐ.ఎం.ఏ అధ్యక్షులు డా. ప్రభాకర్ మాట్లాడుతూ ఫర్టిలిటీ సమస్యలు ఇప్పుడు సామాజిక-ఆర్థిక సవాళ్లుగా మారాయి. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సదుపాయాలు అందకపోవడం వల్ల జంటలు నిరాశ చెందుతున్నారు. ఈ యాత్ర వారి ప్రయాణంలో వెలుగు వంటిది. ప్రతి పట్టణం, గ్రామంలోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఒయాసిస్ ఫెర్టిలిటీకి నా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఒయాసిస్ ఫెర్టిలిటీ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ ఎం.వి.డి. అరుణ మాట్లా డుతూ, "సంతానలేమి అనేది ఇకపై ఒక వైద్యపరమైన అంశం మాత్రమే కాదు. పెరిగిపోతున్న జీవనశైలి సంబంధిత ఆందోళన కూడా. పీసీఓడీ, తల్లిదండ్రులు కావడంలో జాప్యం, ఒత్తిళ్లు వంటి వాటితో ముడిపడి ఉన్న కేసులు పెరిగిపోతున్న సందర్భంలో సత్వర దయాగ్నసిస్ ఎంతో ముఖ్యం. ఒయాసిస్ జనని యాత్ర ద్వారా మేం నిపుణుల సంరక్షణను, అధునాతన సంతాన సాఫల్య పరిష్కారాలను ప్రతీ గుమ్మం వద్దకు తీసుకెళ్లగలుగుతు న్నాం, మరీ ముఖ్యంగా ఈ తరహా సదుపాయాలు అంతగా అందుబాటులో లేని ప్రాంతాల్లో. తద్వారా సకాలం లో వారికి అండగా నిలుస్తూ, తల్లిదండ్రులం కావాలనే కోరిక ఫలించేలా చేస్తున్నాం. అవగాహనను అందుబాటుతో మిళితం చేయడం ద్వారా, ఆయా వ్యక్తులు తమ పునరుత్పత్తి ఆరోగ్యంపై అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకోగలిగేలా సాధికారికతను అందిస్తున్నాం." ఒయాసిస్ ఫెర్టిలిటీ గురించి: 2009లో ఏర్పాటు చేయబడిన ఒయాసిస్ ఫెర్టిలిటీ, భారత్ లో ఇది 19 నగరాల్లో 31 కేంద్రాలను కలిగిఉంది. తన అధిక ఐవీఎఫ్ సక్సెస్ రేటుకు పేరొందిన ఒయాసిస్ 1,00,000కు పైనా చిన్నారులను ఈ ప్రపంచంలోకి తీసుకువచ్చేందుకు తల్లిదండ్రులకు సాయపడింది. స్త్రీ, పురుషులకు విస్తృత శ్రేణికి చెందిన ఫెర్టిలిటీ కేర్ సేవలను అందిస్తున్న ఒయాసిస్, మెడికల్ కౌన్సెలింగ్, దయాగ్నసిస్ మొదలుకొని ఐవీఎఫ్, ఐయూఐ, ఐసీఎస్ఐ వంటి అధునాతన చికిత్సలతో పాటు ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్ ఆప్షన్లను కూడా అందిస్తోంది. సమగ్ర ధోరణికి కట్టుబడిన ఒయాసిస్ శారీరక, భావోద్వేగ, ఆర్థిక ఆందోళనలను పరిష్కరించుకోవడంలో తోడ్పడుతోంది. చికిత్స ఫలితాలు మెరుగయ్యేలా థెరపీలు, పోషక మార్గదర్శకత్వాన్ని కూడా అందిస్తుంది.

# మల్కాజ్గిరి లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం: కరణం గోపి**



**క్రైమ్ మిర్రర్, మల్కాజ్ గిరి:** తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఘనత విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు దే అని తెలుగుదేశం పార్టీ మల్కాజ్గిరి నియోజకవర్గం కోఆర్డినేటర్ కరణం గోపి పేర్కొన్నారు. ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో సఫిల్ గుడ, మౌలాలి గాంధీ నగర్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం, అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్య దైవం, తెలుగు జాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాతనే బీసీలకు రాజకీయ అవకాశాలు వచ్చాయని బీసీలను రాజకీయంగా చైతన్యవంతం చేసిన పార్టీ తెలుగుదేశం అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కోఆర్డినేటర్లు వగ్గు చంద్రశేఖర్ రావు, పిట్ల రామకృష్ణ ముదిరాజ్, గొల్లగూడ శ్రీనివాస్,గుంటి భీమ్ రాజ్, భిక్షపతి గౌడ్, బుర్ర రాజు గౌడ్, రమేష్, సుమన్ బాబు, నరసమ్మ, నాగమణి, లలిత చౌదరి, విజయ, విశాలి, ఈశ్వర్, భాస్కర చారి , సుధాకర్, కీసర రవీందర్, డి లక్ష్మన్, జి కృష్ణ, మంగలి రాజు, జి రాజు, పి రాజు, లక్ష్మాన్, సుందర్, దర్శన్, రాజయ్య, లింగరాజు, వీరేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఎన్టీ రామారావు సేవలు మరువలేనివి

### ఘనంగా ఎన్టీ రామారావు 102 వ పుట్టినరోజు వేడుకలు

**సంస్థాన్ నారాయణపుర్, మే 28( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో ఎన్టీఆర్ 102 వ పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అవ్వారి సుబ్బారావు ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జ్,ఎన్నికల పరిశీలకులు అంజి రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు గోస్ కొండ వెంకటేశం, శ్రీపతి రామ్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు మైల గోపాల్ రెడ్డి,కోలను వేణుగోపాల్ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు కుందారపు యాదయ్య విచ్చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీ రామారావు గతంలో చేసిన సేవలను ప్రజలలోకి తీసుకెళ్లి తెలుగుదేశం అభివృద్ధికి పాటుపడాలని కొనియాడారు. రాష్ట్రంలో రానున్నది తెలుగుదేశం పార్టీ అని ప్రజలకు ఎన్టీ రామారావు చేసిన కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాటేపల్లి వెంకటేశం,మండల కార్యదర్శి కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి అంజయ్య వివిధ మండలాల నాయకులు జగదీష్,వావిళ్ళ సత్తయ్య, ముత్యాల బిక్షపతి, మల్లారెడ్డి,కడ్తల స్వామి, బొల్లేపల్లి భగవంత, నీళ్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు

### శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, మే 28 (క్రైమ్ మిర్రర్) :** రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.ఎన్టీఆర్ అభిమానులు సంఘం వారు ఏర్పాటుచేసిన పద్మశ్రీ ఎన్టీఆర్ రామారావు102 జయంతి వేడుకలు వివేకానంద నగర్ కాలనీ మెయిన్ రోడ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి ఎస్ సి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరై ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలతో సత్కరించి, కేకు కట్ చేసి ప్రజలకు సీట్లు, బట్టర్ మిల్క్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ రామారావు తెలుగు రాష్ట్రాల్లో ఎంతో అభివృద్ధి చేసి, మహిళలకు ఎన్నో సౌకర్యాలు కల్పించారని అన్నారు. ప్రజలకు రెండు రూపాయలకు కిలో బియ్యం, కరెంటు, మంచినీటి సౌకర్యాలు, రోడ్ సౌకర్యాలు కల్పించారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవినేని ప్రసాద్, రామకృష్ణ వెల్ఫేర్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, చంద్రకాంత్, సంజీవరెడ్డి, చంద్రశేఖర రావు, శ్రీధర్ రావు, సూర్యనారాయణ, జి ప్రసాద్, సాంబశివరావు, శివరామ ప్రసాద్, ఎన్టీఆర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తుర్క కాశ కార్మికులకు అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందచేసిన- బడేసాబ్



**సంస్థాన్ నారాయణపూర్, మే 28(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర తుర్క కాశ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ/రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ హైదారాబాద్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి వినతి పత్రం అందజేశారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో బడేసాబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటానికి తుర్క కాశ కార్మికులు కీలక పాత్ర పోషించించారనీ ప్రజా పాలనలోనైన మా కార్మికుల సమస్యల్ని ప్రభుత్వం గుర్తించి తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అతి పేదరికంలో మగ్గుతున్న కార్మికులు ఎవరైనా ఉన్నారు అంటే అది తుర్క కాశ కార్మికులే అని అన్నారు.మండే ఎండలో బ్రతకలేక బండలు కొట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు కేటాయించబోతున్న తరుణంలో గూడు లేని అతి పేదరికంలో మగ్గుతు దౌర్భాగ్య స్థితిలో ఉన్న తుర్క కాశ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి అని తుర్క కాశ కార్మికులకు ఇండ్లు కట్టించి కార్మికుల జీవితాలలో వెలుగులు నింపాలని కోరడం జరిగింది. రాబోయే రోజుల్లో శాసన సభ సమావేశాలలో తుర్క కాశ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మా కార్మికుల పక్షాన నిలబడి మీ గొంతు బలంగా వినిపించాలి అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి విజ్ఞప్తి చేశారు.అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రంలో తుర్క కాశ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు,ప్రతి పేద కార్మిక కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి కార్మికుల జీవితాలలో సంతోషాలు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని, బడేసాబ్ కి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ తదితరులు పాల్గొన్నారు.

## 30న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి





### కొండమడుగు నర్సింహ్మా

**తుర్కపల్లి, మే 28(క్రైమ్ మిర్రర్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ఉపాధి హామీ పని ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పనిచేస్తున్న కార్మికులకు వారం వారము కూలీ డబ్బులు ఎంత వస్తున్నదో తెలవకపోతే ఎట్లా అని అధికారులను ప్రశ్నించారు. పేస్లిపులు ఇవ్వకపోవడం, జాబ్ కార్డులో రాయకపోవడంతో ఉపాధి హామీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా వారం వారం ఎన్ని డబ్బులు వస్తున్నాయో కార్మికులకు తెలియజేయాలని డిమాండ్ చేసినారు. కార్మికులు త్రాగడానికి గ్రామపంచాయతీల ద్వారా నీళ్లు ఇవ్వాలని ఉన్న జిల్లా వ్యాప్తంగా 99% గ్రామాలలో నీళ్లు అందించడం లేదని అన్నారు. కార్మికులు పనిచేస్తే కేవలం 150 నుంచి 200 రూపాయలు దాటడం లేదని ప్రభుత్వం నిర్ణయించిన కనీస కూలీ 307 రూపాయలన్నా కోలతలతో సంబంధం లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 30న ఉపాధి హామీ కార్మికులకు 600 కూలీ కోసం, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కోసం, పట్టణాలలో ఉపాధి హామీ పనులను పెట్టాలని, పని ప్రదేశంలో తాగడానికి నీళ్లు, నీడ కోసం టెంటు, పని ప్రదేశంలో మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, గతంలో పనిచేసి పేర్లు తొలగించిన వారిని, నూతనంగా దరఖాస్తు పెట్టుకున్న వారికి జాబ్ కార్డులు ఇవ్వాలని, ప్రమాదంలో చనిపోతే 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, కార్మికులకు పనిముట్లు ఇవ్వాలని, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వేతనాలు పెంచాలని, వాచర్లను సీనియర్ మేట్లను గుర్తించి అవకాశమున్న కాడ ఫీల్డ్ అసిస్టెంట్లుగా పెట్టాలని డిమాండ్స్ తో నిర్వహిస్తున్న ధర్నాలు ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగిర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి మాతయ్య, రైతు సంఘం మండల నాయకులు కొక్కొండ లింగయ్య, సిఐటియు మండల నాయకులు గడ్డమీది నర్సింహ, ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్.కే శాంద్ పాషా, కార్మికులు పుట్ట మమత, పాముల మంగ, గుండెబోయిన మల్లయ్య, అండాలు, లక్ష్మి, భాగ్యమ్మ, లావణ్య, భార్గవి, అనసూయ, వాణి, నరసయ్య, మౌనిక, లలిత, సక్కుబాయి, మంజుల, వరలక్ష్మి, విజయ, రేణుక, బుచమ్మ, భాగ్యలక్ష్మి, కిష్టమ్మ, జ్యోతి, వెంకటయ్య, సవిత, కవిత, అరుణ, చంద్రమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# దళితులు సేద్యం చేసుకుంటున్న ప్రభుత్వ భూమికి పట్టా దారు పాసుబుక్కులు ఇవ్వాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక**

**భువనగిరి, మే 28(క్రైమ్ మిర్రర్):** హన్మాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87లోని 15 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకుంటున్న14 దళిత (మాదిగ) కుటుంబాలకు వెంటనే పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టాదారు పాసుబుక్కుల సాధన కమిటి ఆధ్వర్యంలో భువనగిరి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసిన అనంతరం తహశీల్దార్ యన్. అంజిరెడ్డి కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ భువనగిరి మండల పరిధిలోని హన్మామాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87లోని 15 ఎకరాల 12 గుంటల భూమిని గత 60, 70 సంవత్సరాలుగా 14 దళిత కుటుంబాలు ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకొని బతుకు తున్నారని అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు అనేకమార్లు ప్రభుత్వ అధికారులకు, స్థానిక శాసనసభ్యులకు, మంత్రులకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని, సేద్యం చేసుకున్నట్లు రికార్డులో పేర్లు నమోదు చేయాలని దరఖాస్తులు పెట్టుకొని ఆఫీసులో చుట్టూ తిరుగుతున్నా నేటికీ పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా వెంటనే పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేశారు. ఆ భూమిని చదును చేయడానికి వేలాది రూపాలు ఖర్చు చేశారని, బాయి తవ్వి వ్యవసాయం కూడా చేశారని అన్నారు. ఇప్పటికి ప్రతి సంవత్సరం



పత్తి, కంది, పెసర్లు, జొన్న, సజ్జలు, ఉలవలు పండిస్తున్నారని అన్నారు. ఆ భూముల మీద ఆధారపడి 14 కుటుంబాలు 36 మంది ఉన్నారని ఇప్పటికైనా కబ్జా కాలంలో, కాస్త కాలంలో పేర్లు నమోదు చేసి వారందరికీ పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆ భూమి చుట్టుపక్కల ఉన్న వారు ఆ భూమిని ఆక్రమించుకుంటున్నారని ఆక్రమ దారుల నుండి ఆ భూమిని కాపాడి సర్వే చేసి హద్దురాళ్ళు కూడా పెట్టాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో జియంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మ , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, పట్టాదారు పాసుబుక్కుల సాధన కమిటీ కన్వీనర్ మూడుగుల బాల్ రాజు, కో- కన్వీనర్ మూడుగుల పరమేష్, సాగుదారులు మూడుగుల బాల్ నర్సింహ, మూడుగుల రమేష్ , మూడుగుల ఉపేందర్, బుచ్చాల కొండలు, బండారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చాలాకాలంగా వ్యాపారాలు చేసుకుంటున్న వీధి వ్యాపారులను ఆదుకోవాలి

**కూల్చివేతలపై జోనల్ కమిషనర్ కు వినతిపత్రం అందించిన మాధవరం కాంతారావు**

**కూకట్ పల్లి, మే 28 (క్రైమ్ మిర్రర్) :** మూసాపేట్ కూడలి నుంచి ఆంజనేయ నగర్ వెళ్లే దారిలో రోడ్డు విస్తరణలో భాగంగా కొన్ని రోజుల క్రితం జీహెచ్ఎంసీ అధికారులు తొలగించిన దుకాణదారులకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు కోరారు. బుధవారం బాలాజీ నగర్ 115 డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మూసా పేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ తో కలిసి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ గత 30 ఏండ్ల క్రితం నుంచి రోడ్డు పక్కనే 8 మంది దుకాణదారులు ఇక్కడ వ్యాపారం నిర్వహిస్తున్నారని, ఈ దుకాణాలను నాడు బండారు దత్తాత్రేయ ఎంపీగా, ఎమ్మెల్యే పీజేఆర్ హయాంలో ఎంపీ, ఎమ్మెల్యేల నిధులతో దుకాణ సముదాయాలను నిర్మించడం జరిగిందని అన్నారు. ఎంతో కాలంగా వ్యాపారం చేసుకుంటు జీవిస్తున్న వారిని జీహెచ్ఎంసీ అధికారులు ఎటువంటి సమాచారం లేకుండా, నోటీసులు ఇవ్వకుండానే తొలగించి ఆస్తి నష్టం చేశారని అన్నారు. రోడ్డు విస్తరణ తరువాత మిగులుతున్న రోడ్డు పక్కనే ఉన్న 20 ఫీట్ల స్థలాన్ని బాధిత దుకాణదారులకు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్




మాట్లాడుతూ ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఏండ్ల నుండి వ్యాపారం చేస్తూ కుటుంబాలను పోషించు కుంటున్న వీధి వ్యాపారుల దుకాణాలను తొలిగించిడం అన్యాయమని, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. అదేవిధంగా ఆంజనేయ నగర్ కాలనీలోగల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాలనీవాసులకు ఉపయోగపడేలా పార్కును ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ ను కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెపి నాయకులు వినోద్, మల్లేష్, సైలేష్, నర్సింగ్, కృష్ణ, సోమశేఖర్, భగవంత్, గోపి, రాము, సత్యనారాయణ, కిషోర్, సూరిబాబు, ప్రేమ్, సంతోష్, జగదీష్, ప్రశాంత్, శ్రావణ్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి

**ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు**

**నందమూరి యువసేన నాయకులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్**

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు 102వ జయంతిని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామంలో నందమూరి యువసేన నాయకులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహోన్నతమైన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అని అన్నారు. తెలుగు ప్రజల గుర్తింపు విశ్వవ్యాప్తం చేసిన ఎన్టీఆర్ కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ ప్రజా సంక్షేమం, రాజకీయ, సినిమా సాంస్కృతిక రంగాల్లో వారు చేసిన కృషి, కోట్లాది మంది హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బు శ్రీనివాస్ గౌడ్, సిలువేరు భిక్షపతి, రాచర్ల భద్రయ్య, అప్పిసు లింగస్వామి, చందుపట్ల సాయి నేత తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ నాయకుడిగా తెలుగు ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయం

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



**కూకట్ పల్లి, మే 28 (క్రైమ్ మిర్రర్) :** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారకరామారావు తెలుగుజాతి వెలుగు బావుట, తెలుగుజాతి కీర్తి పతాక అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 102 జయంతి వేడుకలు బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గంలో ఆయన అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెపిహెచ్బి కాలనీ వసంతనగర్ లోని బస్ స్టాప్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి బండి రమేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నటుడిగా కళారంగానికి, రాజకీయ నాయకుడిగా తెలుగు ప్రజలకు ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ముఖ్యమంత్రిగా పాలనలో ఆయన చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయఅన్నారు. మహిళలకు తొలిసారిగా ఆస్తిలో హక్కును కల్పించిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు. ఆయన పేరులోనే వైబ్రేషన్ ఉందన్నారు. ఎన్టీఆర్ క్రమశిక్షణ పట్టుదల దీక్షతో ఎదిగి తెలుగు ప్రజలందరికీ ఆరాధ్య దైవంగా మారారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారికి ఓ గుర్తింపును గౌరవాన్ని సాధించిపెట్టిన ఆయన జీవితం ధన్యం అన్నారు. నేటి యువతకు ఎన్టీఆర్ జీవితం ఒక గ్రంథంలా ఉపయోగపడుతుందన్నారు. ఎన్టీఆర్ కుల మత ప్రాంతీయ తత్వాలకు అతీతంగా ఎదిగిన నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, దినేష్ కుమార్, శివ కుమార్ గౌడ్, ఫన్నీ, అప్పారావు, ఎస్ మధు, శ్రీనివాస్ బాబు, కే సత్యనారాయణ, భాను, లక్ష్మీనారాయణ, యుగేందర్, శ్రీను, శ్రీనివాసరావు, సాయిబాబా చౌదరి, శివ చౌదరి ,రమణ, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# జైహింద్ సభ విజయవంతం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు

**కూకట్ పల్లి, మే 28 (క్రైమ్ మిర్రర్) :** నేడు జరగబోయే జైహింద్ సభ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో మేడ్చల్‌లోని కేజెఆర్ కన్వెన్షన్ హాల్‌లో జిల్లాకు చెందిన ముఖ్య నాయకులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.



# పది రోజుల్లో రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా డబ్బులు

- నల్గొండలో ఆయిల్ ఫామ్ కంపెనీ ఏర్పాటు.
- వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.
- వ్యవసాయానికి ప్రభుత్వం ప్రాధాన్యత.
- సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులు అందించాలి.
- మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.

**క్రైమ్ మిర్రర్, నల్గొండ బ్యూరో:** రైతు భరోసా నిధులు రానున్న పది రోజుల్లో రైతుల ఖాతాలలో జమ చేస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వెల్లడించారు. బుధవారం కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో నల్గొండ జిల్లా, చిట్యాల మండల వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ను ఆయన శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించి..చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఈ వానాకాలం రైతులు నాట్లు పెట్టకముందే రైతు ఖాతాలలో రైతు భరోసా నిధులు వేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగానికి పెద్ద పీట వేస్తుందని.. ఆర్థిక సమస్యలు ఉన్నా రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్నట్లు పేర్కొన్నారు. రైతు రుణమాఫీ అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనన్నారు. తొలకరి ముందుగానే వచ్చినందున రైతులు ముందుగానే నాట్లు వేసుకోవాలని, అకాల వర్షాలు, అనుకొని సంఘటనలు జరిగినప్పుడు తట్టుకొని నిలబడే విధంగా రైతులు పంటలు వేసుకోవాలని, ముఖ్యంగా ఆయిల్ ఫామ్ వంటి మార్కెటింగ్ డిమాండ్ ఉన్న పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. నల్గొండ జిల్లాలో త్వరలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. తక్కువ నీటితో అధిక దిగుబడి నిచ్చే కొత్త పంటలను పండించాలని ఆయన పిలుపునిచ్చారు. జాజి, ఒక్క, పామాయిల్ వంటి పంటలను సాగు చేయాలని, అలాగే ఇతర కొత్త పంటల ఆవిష్కరణకు రైతులకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వరి పత్తితో పాటు మనకు అవసరమయ్యే పంటలను పండించాలని, పంటలు బాగా పండాలంటే పురుగుమందులు, యూరియా వాడకం తగ్గించాలని, సాంప్రదాయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయాన్ని పండుగ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుకు పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమానంగా ముందుకు తీసుకెళుతున్నామని, చౌటుప్పల్ మార్కెట్ యార్డ్ లో ఉన్న 8 గ్రామాలను చిట్యాల మార్కెట్ యార్డ్ లోకి విలీనం చేయడం, నార్కెట్ పల్లి సబ్ మార్కెట్ యార్డులో మిగిలిపోయిన పనులు, గోడౌన్ మంజూరు విషయాలు ఆలోచిస్తామని తెలిపారు.

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా, రైతు బీమా, విద్యుత్, ఎరువులు, విత్తనాలు వంటివి సకాలంలో రైతుకు అందజేసినప్పుడు రైతు సరైన విధంగా పంటలు పండించ గలుగుతాడని తెలిపారు. దేశంలోనే అత్యధికంగా వరి పండించిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఘనత సాధించిందని అన్నారు. రోహిణి కార్తె లోనే వర్షాలు వచ్చినందున రైతులు ముందే నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని, వారం, పది రోజుల్లో రైతు భరోసా వస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో మార్కెట్ కమిటీలకు ప్రత్యేక స్థానం ఉందని, మార్కెట్లకు ఉన్న పేరు ప్రతిష్టలను కాపాడాల్సిన బాధ్యత కొత్త మార్కెట్ కమిటీల పై ఉందని చెప్పారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ప్రజాపాలన అందించే దిశగా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, మంత్రుల ప్రత్యేక పర్యవేక్షణలో పరిపాలన కొనసాగుతున్నదని, చిట్యాల జాతీయ రహదారిపై అండర్ పాస్ నిర్మాణం విషయమై జాతీయ రహదారి సంస్థకు ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. సమావేశానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ చిట్యాల మార్కెట్ యార్డ్ పరిధిలోకి వచ్చే ఎనిమిది గ్రామాలు చౌటుప్పల్ మార్కెట్ యార్డులో ఉన్నాయని, వాటిని చిట్యాల మార్కెట్ యార్డ్ లో విలీనం చేయాలని, నార్కెట్ పల్లి సబ్ మార్కెట్ యార్డులో మిగిలిపోయిన పనులను పూర్తి చేయటం , గోడౌను చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు మంచి పేరు ఉందని, దీనిని ఆలాగే కొనసాగించాలని కోరారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు వెళుతున్నదని, బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో యోగాపై అవగాహన కై రూపొందించిన గోడ పత్రికను మంత్రి ఆశ వర్కర్లతో కలిసి ఆవిష్కరించారు. చిట్యాల నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నర్రా వినోద, వైస్ చైర్మన్ గా ఐత రాజు యాదయ్య తోపాటు మరో పదహారు మంది సభ్యులుగా జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులకు మంత్రి, శాసనమండలి ఛైర్మన్, ఎంపీ, ఎమ్మెల్యేలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి ,వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి, పీఏసీఎస్ చైర్మన్ మల్లేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్న వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.











## జూన్ 6 వాసాలమర్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

- సభ స్థలాన్ని పరిశీలించిన
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
- జిల్లా కలెక్టర్ హనుమంత రావు

**తుర్కపల్లి, మే 28(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో జూన్ 6వ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు సంబంధించిన స్థలాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తో సంబంధిత అధికారుల తో సభ స్థలంలో హెలి ప్యాడ్, సభ స్థలం, పార్కింగ్, స్థలాలను కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 6వ తేదీన తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల ప్రాజెక్ట్ 700కోట్ల తో, మెడికల్ కాలేజ్ 183కొట్లతో, ఇంటిగ్రేటెడ్ స్కూల్ 200కోట్లతో , వేద పాఠశాల 23కోట్ల తో , కొలనుపాక, కాల్వపల్లి కల్వర్టులు 15కోట్లతో, మోటకొండూరు మండల ప్రభుత్వ కార్యాలయలు 10కోట్లతో , వేర్ హౌస్ గోదాములు,కు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. జూన్ 6వ తేదీన నిర్వహించే బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, హాజరువుతున్నారని ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం నుండి సుమారు 50 వేల మందితో పెద్ద ఎత్తున్న తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలో సభ స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు.







## తిరంగ ర్యాలీని విజయవంతం చేయండి

**బీజేపీ చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్.**

**క్రైమ్ మిర్రర్, చండూరు:** ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత సైన్యం వీరవిహారం చేసి పాకిస్తాన్ ఉగ్రమూకల స్థావరాలను ధ్వంసం చేయడంలో విజయాన్ని హర్షిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన తిరంగా యాత్ర ర్యాలీ ని విజయవంతం చేయాలని బీజేపీ పార్టీ చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న శుక్రవారం సాయంత్రం 3గంటలకు చండూరు మున్సిపల్ కేంద్రంలోని హైస్కూల్ మైదానం నుండి ర్యాలీ ప్రారంభం అవుతుందని, పార్టీలకు అతీతంగా యువజన సంఘాలు, జాతీయ వాదులు ఈ ర్యాలీలో పాల్గొనాలని కోరారు. ఈ ర్యాలీ కి ముఖ్య అతిథిలుగా బీజేపీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, జిల్లా పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ లు పాల్గొంటారని ఆయన తెలిపారు. జాతీయ జెండాలతో పట్టణ ప్రధాన వీధుల గుండా సాగే ఈ ర్యాలీ మెయిన్ సెంటర్ లో ముగుస్తుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, భూతరాజు శ్రీహరి, బోడ ఆంజనేయులు, అన్నెపర్తి యాదగిరి, ఇరిగి ఆంజనేయులు, పార్టీ ప్రధాన కార్యదర్శులు సోమ శంకర్, భూతరాజు స్వామి, ఉపాధ్యక్షులు చెనగాని శేఖర్, అధికార ప్రతినిధి కారింగు విజయ్, వీరమళ్ళ రాంశెట్టి, బూత్ అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి, తోకల రవీందర్, చెరిపల్లి కృష్ణ, పున్న అరుణోదయ, బోయపల్లి కిరణ్, గన్నవరం నాగరాజు, కార్యవర్గ సభ్యులు కారింగు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## 50శాంతం సబ్సిడీపై జీలుగ విత్తనాలు...!

**నవాబ్ పేట్ వ్యవసాయ అధికారిని జ్యోతి..!**



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు నవాబ్ పేట్ వ్యవసాయాధికారి జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవాబ్ పేట మండల కేంద్రంలోని పిఎసిఎస్ సహకార బ్యాంకు వట్టిమీనేపల్లి,ఆగ్రో రైతు సేవ కేంద్రం నందు రేపు (గురువారం) 50% సబ్సిడీపై జిలుగ విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిలుగ విత్తనాలు కావలసిన రైతులు సంబంధిత ఏఏఓలను సంప్రదించి పర్మిట్ జనరేట్ చేసుకొని నవాబుపేట మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రం, పిఎసిఎస్ సహకార బ్యాంక్ వట్టిమీనేపల్లి నందు జిల్లా విత్తనాలు తీసుకోవాలని చెప్పారు. క్వింటాల్ రూ. 14250ఉండగా 50శాతం సబ్సిడీతో రూ. 7125లకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 30 కేజీల పచ్చిరొట్ట ఎరువులకు గాను రైతులు రూ. 2137. 50లను చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ విత్తనాలు అవసరమైన రైతులు పట్టా పాస్ బుక్ ఆధార్ కార్డు అందించాల్సి ఉంటుందని అన్నారు. ఒక్క రైతుకు ఒక్క బ్యాగు మాత్రమే ఇస్తారని నవాబుపేట మండలంలో 19. 8 క్వింటాల విత్తనాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని,ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వియం చేసుకోవాలని నవాబు పేట్ వ్యవసాయ అధికారిని జ్యోతి కోరారు.

## తెలుగు జాతిని, గుర్తింపుని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు

**జనసేన నాయకుడు ప్రేమ కుమార్**



**కూకట్ పల్లి, మే 28 (క్రైమ్ మిర్రర్) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా టిడిపి నాయకులు అట్లూరి దీపక్ చౌదరి, కొల్లూరి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు కెపిహెచ్బి కాలనీ జేఎన్టీయూ దగ్గర గల నందమూరి తారక రామారావు విగ్రహానికి కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యయ అతిథిగా హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ తారక రామారావు కళారంగాలకు, బడుగు, బలహీన వర్గాలకు జీవితాంతం సేవ చేశారని, తెలుగు జాతిని తెలుగువారి గుర్తింపుని ప్రపంచానికి చాటి చూపించి తెలుగువారి గౌరవాన్ని కాపాడారని ఇటువంటి పేదల పెన్నిధి మళ్లీ మనలో పుట్టాలని కోరుకుంటూ రామారావు ఆదర్శాలను ప్రతి ఒక్కరు పాటించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, పులగం సుబ్బు, బలిజేపల్లి శంకర్రావు, టిడిపి నాయకులు అయినంపూడి శివన్నారాయణ, ప్రవీణ్, రవి, కిషోర్, బాబు, టిడిపి నాయకులు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య

ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ జరుగుతున్న పరిణామాలపై కథనాలు ప్రచురించిన పాత్రికేయులపై అనేక రకాల బెదిరింపులు, దాడులు చేయడం, కేసులు పెట్టడం సమంజసం కాదని, అధికారులైన, అనధికారులైన ఖండించాల్సిన విషయమేనని, సమస్య పాత్రికేయుని దృష్టికి వస్తే తప్పకుండా వార్త ప్రచురించే హక్కు ఉంటుందని దానిపై వివరణ ఇవ్వకుండా వింత పోకడలు పోవడం ఎవరికీ శ్రేయస్కరం కాదని ఆయన అన్నారు. భద్రాచలం పట్టణంలో పాత్రికేయులపై గత కొంతకాలంగా జరుగుతున్న వివక్షతను, దాడులను ఆయన ఖండించారు. సీనియర్ పాత్రికేయులు,వెలుగు బ్యూరో మోబగాపు ఆనంద్ మాట్లాడుతూ...మీడియా హక్కులను అడ్డుకునే అధికారం ఎవ్వరికీ లేదని,అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ ఊరుకోమని,మీడియా ఐక్యత కోసం అందరూ కలిసి కట్టుగా వెళ్లాలని,ఆలయ ఈఓ రమాదేవి వైఖరి పై ఉన్నతాధికారులకు వినతిపత్రం అందచేయాలని, సమస్యను సామరస్యంగా సాధించుకోవాలని కోరారు. 99 టీవీ రిపోర్టర్ చెట్టి జస్వంత్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్న ఆనవాయితీని లెక్కచేయకుండా తన ఇష్టానుసారంగా రామాలయ కార్య నిర్వహణ అధికారి తనకు నచ్చిన వారిని దగ్గర పెట్టుకొని వారికి తలంబ్రాలు ఇచ్చి కొంతమంది పాత్రికేయులకు తలంబ్రాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రామాలయంలో అనేక అవకతవకలు జరిగాయని, ఆలయంలో పనిచేసే ఓ వేద పండితుడికి సంబంధించి దొంగతనం చేశాడని చెప్పిన ఈవో అతనిపై చర్య తీసుకోకుండా అదే వ్యక్తితో కళ్యాణబ్రహ్మగా గంటల కొలది ఆలస్యంగా కార్యక్రమం నిర్వహించడం అపచారం కాదా అని ఆయన ప్రశ్నించారు. తలంబ్రాల కొనుగోలులో కూడా లక్షలాది రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చినా ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. ఆరోపణ చేస్తే వివరణ ఇచ్చుకోవాలి కానీ పాత్రికేయులను బెదిరించే విధంగా కేసులు పెట్టడం వ్యక్తిగత జీవితాలను ప్రశ్నించే విధంగా నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ విషయంపై జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, ఎస్సీ కమిషన్, హైకోర్టులో ఫిర్యాదులు చేస్తామని, దేవాదాయ శాఖ మంత్రి, కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన అన్నారు. సీనియర్ పాత్రికేయులు తోట మల్ల బాలయోగి మాట్లాడుతూ పాత్రికేయులపై కేసులు పెట్టడం సమంజసం కాదని, మరోసారి ఇటువంటి సంఘటన జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సీనియర్ పాత్రికేయులు కుప్పాల నాగరాజు, పండా ఆనంద్ లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ అనేక ప్రజా సమస్యలపై తమ పేపర్లలో టీవీలలో ప్రచురిస్తూ సమస్యలను ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తున్న పాత్రికేయులపై కేసులు పెట్టడం పాత్రికేయ రంగాన్నే అవమానించడం అవుతుందని, ప్రభుత్వం, అధికారులు జర్నలిస్టులతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉండగా నేడు అందుకు విరుద్ధంగా కొంతమంది ఇబ్బంది పెడుతున్నారనే వార్తలు రావడం మంచి పరిణామం కాదని, మరోసారి ఇటువంటి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా వారిపై ఉందన్నారు. సీనియర్ పాత్రికేయులు పిల్లిరాజు,తోకల నాగేశ్వరరావు,పోకల శ్రీనివాస్, మా మురళి, రేపాక రామారావు, , సంతోష్ , రామాచారి, బాల కిరణ్ భూక్య రంజిత్ , సాయి కౌశిక్ లు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడిని పెట్టే కేసులను ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాలని, తప్పు జరిగితే సరిదిద్దుకోవాల్సింది పోయి ఎదురు దాడి చేయడం మూర?త్వమని, ఆలయ ఈవో వైఖరి సరైనది కాదని తక్షణమే తన పద్ధతి మార్చుకోవాలని డిమాండ్ చేశారు. మరో పాత్రికేయుడు రాజేంద్ర వర్ధన్ మాట్లాడుతూ తక్షణమే పాత్రికేయలను ఇబ్బంది పెట్టే రామాలయ ఈవోను బదిలీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి భద్రాచలంతో పాటు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో పలువురు జర్నలిస్టులు తమ సమస్యలను స్పష్టంగా వ్యక్తపరిచారు. వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించుతూ, జర్నలిస్టుల ఐక్యత, రక్షణ, గౌరవం, భద్రత చాలా అవసరమని హితవు పలికారు. ముఖ్యంగా భద్రాచలం రామాలయం ఈవో రమాదేవి, మరియు కొంతమంది ఆలయ అధికారులు వ్యవహార శైలిపై తీవ్ర ఆవేదన వ్యక్త పరిచారు. జర్నలిస్టులపై పెట్టబడుతున్న అక్రమ కేసులపై వ్యతిరేకంగా తీర్మానం చేయగా, ఈ సమస్యలను ఎదుర్కొనడంలో ఒకటిగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఎవ్వరైనా జర్నలిస్టులపై అక్రమంగా వ్యవహరిస్తే, వారిపై తగిన చర్యలు తీసుకునే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని నిర్ణయించారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులతో పాటు వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.





# బీరప్ప స్వామి కామరాతి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానాలు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) : డా.బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లను మర్యాదపూర్వకంగా కలిసి బాలాపూర్ గ్రామంలో 30వ తేదీ నుండి ప్రారంభం కానున్న బీరప్ప స్వామి కామరాతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనసిందిగా కమిటీ సభ్యులతో కలసి ఆహ్వానించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి.

# గుర్తు తెలియని వాహనం ఢీకోని గుర్తు తెలియని వ్యక్తి మృతి

గండిపేట్(క్రైం మిర్రర్): గుర్తు తెలియని వాహనం ఢీకోని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైఫిల్ హోటల్ ఎదురుగా రోడ్డు క్రాస్ చేస్తున్న పాదచారుడిని గుర్తు తెలియని వాహనం వచ్చి ఢీకోట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడకు చేరుకోని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. సీసీ ఫుటేజీ ద్వారా ఆధారాలను పరిశీలిస్తున్నారు. చనిపోయిన వ్యక్తి ఎవరనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అధికృత డీలర్లకు ఏ డి ఏ హెచ్చరిక. విత్తనాలనుఅధిక ధరలు అమ్మిన. లైసెన్స్ రద్దు చేయబడును.

కల్వ్ ర్. 28 ఖరీఫ్ సాగుకు 60 మిల్లీమీటర్ల వర్షం కురిశాకే రైతులు విత్తనాలు విత్తుకోవాలని ఖేడ్ వ్యవసాయ సహాయ సంచాలకులు నూతన్ కుమార్ అన్నారు. ఈసారి వానకాలం సీజన్కు ముందుగానే ఋతు పవనాలు ఆగమనం కావడం సంతోషకరమని పేర్కొన్నారు. అధీకృత డీలర్లు, రైతులకు విత్తనాలను అధిక ధరలకు అమ్మితే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. మార్కెట్లో ప్రస్తుతం ఉన్న ఏ కంపెనీ ఎరువులైనా వాడుకోవచ్చని సూచించారు. నియోజ కవర్గం లోని అన్ని మండల కేంద్రాలలో ఉన్న రైతులు తమ సంబధిత ఏ. ఈ ఓ. లను సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ పై ఇస్తున్న జిలుగు. జనుము విత్తనాల సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోగలరు. బుధవారం రోజు జీలుగు. జనుము సబ్సిడీ విత్తనాలను నారాయణఖేడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు నూతన కుమార్ రైతులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సతీష్ రఘునాథ్ సురేష్ రాందాస్ హరీష్ ఏఈఓలు మరియు రైతులు పాల్గొన్నారు

# ముదిరాజ్ సంఘం నూతన భవన నిర్మాణానికి శంకు స్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు

సంస్థాన్ నారాయణపుర్, మే 28(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం జనగాం గ్రామంలో ముదిరాజ్ సంఘం నూతన భవన నిర్మాణానికి మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన 500000/- ఐదు లక్షల రూపాయల (ఎస్డిఎఫ్) స్పెషల్ డౌలప్మెంట్ నిధులతో ఈరోజు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కొబ్బరి కాయలు కొట్టి శంకు స్థాపన చేయడం జరిగింది.అనంతరం పలువురు నాయకులు ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం నూతన భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.నూతన భవన నిర్మాణం పూర్తి అయిన తర్వాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో భవన నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,సీపీఐ సీనియర్ నాయకులు మంచాల సైదులు,మాజీ సర్పంచ్



గడ్డం శంకరయ్య,ముదిరాజ్ సంఘం కమిటీ అధ్యక్షులు బొద్రబోయిన ఎల్లయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,ఐక్యతల్ల వెంకటేష్ మంచాల దశరథ, బొద్రబోయిన శంకరయ్య, బొద్రబోయిన శివ, బొద్రబోయిన సత్యనారాయణ, బొద్రబోయిన కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం లబ్దిదారులకు జూన్ 2న పత్రాలు మంజూరీ



(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేటగిరీలను కలుపుకుని రాజీవ్ యువ వికాసం పథకానికి 1623764 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎంపిక చేసిన లబ్దిదారులకు జూన్ 02 వ తేదీ నుండి మంజూరీ పత్రాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. జూన్ మాసంలో రూ. 50 వేలు, రూ. లక్ష లోపు సబ్సిడీ రుణ కేటగిరీలలోని సుమారు 85 వేల మంది లబ్దిదారులకు మొదటగా మంజూరీలు తెలుపడం జరుగుతుందని అన్నారు. అన్ని జిల్లాలలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా మంజూరీ ప్రత్రాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు సూచించారు. మంజూరీలు తెలుపబడిన లబ్దిదారులకు జూన్ 10 నుండి 15వ తేదీ వరకు యూనిట్ల స్థాపన, నిర్వహణ, మార్కెటింగ్, తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు. జూన్ 16 నుండి 20 వ తేదీ వరకు సబ్సిడీ మొత్తాలను విడుదల చేస్తారని, 21 నుండి 30 వ తేదీ వరకు యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ షెడ్యూల్ ను అనుసరిస్తూ జులై మాసంలో లక్ష నుండి రెండు లక్షల రూపాయల లోపు కేటగిరీకి చెందిన సుమారు లక్ష మంది లబ్దిదారులకు, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో రెండు లక్షల నుండి 4 లక్షల కేటగిరీకి చెందిన మరో మూడు లక్షల పైచిలుకు మంది లబ్దిదారులకు మంజూరీలు తెలుపడం జరుగుతుందని వివరించారు. ఐదు విడతలలో ఐదు లక్షల మంది లబ్దిదారులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రభుత్వం సబ్సిడీ రూపంలో 6260 కోట్ల రూపాయలను, బ్యాంకు లింకేజీ కింద 1667 కోట్ల రూపాయలను కలుపుకుని సుమారు 8 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తోందని తెలిపారు.ం దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి లబ్దిదారుడు తప్పనిసరిగా యూనిట్లను స్థాపించుకుని ఆర్ధిక పురోగతి సాధించేలా పక్కా ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. స్థానిక పరిస్థితులు, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా లబ్దిదారులు యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని హితవు పలికారు. మంజూరు చేసిన యూనిట్ల స్థాపన అనంతరం వాటి పనితీరు, నిర్వహణ తీరుతెన్నులను పర్యవేక్షించేందుకు జిల్లాలో మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారులు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం వెచ్చించే నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఒక ప్రాంతంలో ఒకే తరహా యూనిట్లు ఎక్కువ సంఖ్యలో స్థాపించినట్లైతే లబ్దిదారుల మధ్య పోటీ విపరీతంగా నెలకొనే అవకాశం ఉన్నందున వేర్వేరు యూనిట్లు నెలకొల్పేలా చూడాలన్నారు. ఇటుకల తయారీ, సెంట్రింగ్ వంటి వాటికి ముందుకు వచ్చే వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ క్రాంతి వల్లూరు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , ఎస్సీ కార్పొరేషన్ అధికారి రామాచారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, మైనారిటీ సంక్షేమ అధికారి దేవుజా,లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ రావు పాల్గొన్నారు.